# మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.

* ప్రత్తిపాడు ఎస్సై, ఎస్ లక్ష్మీకాంతం.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,మార్చి 6:** మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రత్తిపాడు ఎస్ఐ,ఎస్ లక్ష్మీకాంతం పిలుపునిచ్చారు.
కాకినాడ జిల్లా మండల కేంద్రమైన ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సై,ఎస్ లక్ష్మీకాంతం బాలికలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మహిళలు సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక,రాజకీయ విజయాలను గుర్తించి గౌరవించే రోజు అని అన్నారు,లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం,మహిళా సాధికారతను సాధించడం మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని విద్యార్థినులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ప్రజలకు బాల బాలికల పలు చట్టాలపై అవగాహన కల్పించారు.మహిళలు,పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు,ముఖ్యంగా ఫోక్సో చట్టం గురించి వివరించారు.సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోటారు సైకిళ్ళు చోరీ ముద్దాయికి జైలు శిక్ష

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 6**: మోటార్ సైకిళ్ల దొంగతనానికి పాల్పడిన ముద్దాయికి న్యాయమూర్తి జైలు శిక్ష విధించినట్లు జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్గంపేటలో ఒకటి, మల్లిశాలలో ఒకటి, జగ్గంపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఒక మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడిన చంద్రమౌళి అనే వంశీపై నేరం నిరూపితం కావడంతో శుక్రవారం పెద్దాపురం కోర్టులో హాజరపరచుగా జడ్జి ఎల్ దేవి రత్నకుమారి ముద్దాయికి మూడు కేసుల్లో ఒక్కొక్క కేసుకు ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.1000 జరిమానా విధించారని తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు

* ఇన్చార్జి డిఎస్పి సత్యనారాయణ



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 6**: మహిళలు పురుషులతో పాటుగా అన్ని రంగాల్లో ముందున్నారని పెద్దాపురం ఇన్చార్జి డిఎస్పి కెవి సత్యనారాయణ అన్నారు. జగ్గంపేట పోలీస్ సర్కిల్ ఆఫీస్ వద్ద శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దాపురం ఇన్చార్జి డిఎస్పి కె వి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ, భద్రతా, హక్కులు, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. లైంగిక నేరాలు, ఈవ్ టీజింగ్, వేధించడం, గృహ హింస మరియు ఆన్లైన్ దుర్వినియోగం, సైబర్ వేధింపుల నివారణతో సహా మహిళలు మరియు పిల్లల భద్రత కోసం అవగాహన, తక్షణ ఫిర్యాదుల కోసం డయల్ 112, కుటుంబ కౌన్సిలింగ్, గృహహింస, కుటుంబ తగాదాలు, భర్తల వేధింపులు ఫ్యామిలీ కౌన్సిలింగ్ పై వివరించారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీత, నాగ పార్వతి, షేక్ కరీం మున్నిసా, అంగన్వాడీ టీచర్స్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## కొంకాపల్లి హైస్కూల్‌లో విద్యార్థినులకు కరాటే శిక్షణ




**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 6:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు అమలాపురం పట్టణంలోని కొంకాపల్లి హైస్కూల్‌లో విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో ఎదురయ్యే సవాళ్లను, ఆటంకాలను ధైర్యంగా ఎదుర్కోవడానికి మానసిక శారీరక దారుఢ్యం ఎంతో అవసరమని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు తెలిపారు. కరాటే మాస్టర్ అంజి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ప్రాథమిక ఆత్మరక్షణ మెళకువలను, కరాటే పద్ధతులను నేర్పించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ పి. వీరబాబు పాల్గొని విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో కొంకాపల్లి హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం ఎం.ఎస్. ఎన్. ప్రసాద్, కరాటే మాస్టర్ అంజి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న హత్యలకు, అత్యాచారాలకు పటిష్టమైన చట్టాలు తీసుకురావాలి

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 6:** స్త్రీలపై జరుగుతున్న అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా పోరాడాలని పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జగ్గంపేట ట్రావెల్స్ బంగ్లా నుంచి మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి, షాదిఖాన వద్ద సభ ఏర్పాటు చేశారు. పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి జిల్లా నాయకురాలు రెడ్డి దుర్గాదేవి అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నేడు పాలకవర్గ పార్టీలు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. పోరాటాల పలితంగా మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతున్న క్రమంలో కేంద్రంలో నరేంద్ర మోడీ మనువాద భావ జాలాన్ని తెచ్చి, మహిళలను విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలకు దూరం చేసి వంటింటికే పరిమితం చేసే విధంగా కుట్రలో జరుగుతున్నాయని ఆరోపించారు. ఏపీఆర్సిఎస్ జిల్లా నాయకులు కే రామలింగేశ్వరరావు , ఏఐఎఫ్ టు యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, డాన్ శ్రీను, పిడిఎస్యు (విజృంభణ) రాష్ట్ర




కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాగమణి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.
జిల్లా నాయకులు పైడిమల్ల యమునా, లక్ష్మి భాను, ఆశీర్వాదం,

## రామవరంలో రామ కోవెల పునర్నిర్మాణం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 6:** జగ్గంపేట మండలం రామవరంలో రామకోవెల పునర్నిర్మాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కనుల పండువగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 5వేల మందికి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## దేవాలయాల పునఃనిర్మాణానికి రూ 3.95 కోట్లు మంజూరు



**మండపేట.పెన్ పవర్.మార్చి 6** :నియోజకవర్గంలోని కపిలేశ్వరపురం మండలంలో పలు దేవాలయాల పునఃనిర్మాణానికి మొత్తం రూ.3.95 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తెలిపారు. కోరుమిల్లి గ్రామంలో ఉన్న శ్రీ జనార్ధనస్వామి దేవాలయం పునఃనిర్మాణానికి రూ.1.80 కోట్లు, శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయం పునఃనిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. అలాగే మాచర గ్రామంలోని శ్రీ జనార్ధనస్వామి దేవాలయం పునఃనిర్మాణానికి రూ.65 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులు సీజీఎఫ్ ద్వారా మంజూరైనట్లు పేర్కొన్నారు. సంబంధిత పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి, పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వేగుళ్ల తెలిపారు. అభివృద్ధి పనుల ద్వారా దేవాలయాలు మరింత అందంగా తీర్చిదిద్దబడటంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు అవుతుందని ఆయన అన్నారు.

## కర్రి సీతారత్నం పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలి.



<u>వైసిపి కోర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.</u>

**కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 06**:కిర్లంపూడి మాజీ ఎంపీపీ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ(గవర)సంక్షేమ సంఘం అధ్యక్షుడు స్వర్గీయ కర్రి సూర్యనారాయణ మూర్తి, (దత్తుడు) సతీమణి సీతారత్నం మృతి ఆ కుటుంబానికి ఎంతో తీరని లోటని, ఆమె పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ముద్రగడ గిరిబాబు కోరారు.కర్రి సీతారత్నం శుక్రవారం ఆకస్మిక మృతి చెందారు.విషయం తెలుసుకున్న వెంటనే ముద్రగడ గిరిబాబు వారి నివాసానికి చేరుకుని సీతారత్నం భౌతికకాయానికి సందర్శించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారులు కర్రి సూరకుమార్, సూర్యప్రసాద్ తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.భగవంతుడు సీతారత్నం పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకున్నారు.


## ఆలమూరు జనార్ధనస్వామి వారికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం



<u>**72 రోజులకు గాను రూ.1,13,175ల ఆదాయం**</u>

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 06;**నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయానికి శుక్రవారం జరిగిన హుండీ లెక్కింపు ద్వారా రికార్డు స్థాయిలో ఆదాయం లభించింది. 72 రోజులకు గాను రూ.1,13,175ల హుండీ ఆదాయం రావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం ఆలయ ఈవో నరేంద్రకుమార్, ఆలయ పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు ప్రత్యేక పూజలు చేసి హుండీని తెరిచారు. అనంతరం భక్తులు ఆదాయాన్ని లెక్కించారు. ఇందులో నోట్ల ద్వారా రూ.96,310లు, నాణెముల ద్వారా రూ.16,865లు లభించాయి.దేవాదాయ శాఖ నుంచి తనిఖీదారుగా రాపాక బాలాజీ వ్యవహరించారు. రికార్డు స్థాయిలో ఆదాయం లభించడం పట్ల ఈవో నరేంద్రకుమార్, పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ద్విభాష్యం సత్యలక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, బొబ్బా రాంబాబు, అయినవిల్లి శ్రీనివాస్, కొప్పాడి జయబాబు, కట్టా శ్రీనివాస్, సబ్బవరపు రామాయమ్మ, దారా దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థులు





**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 6:** మండల పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పొందుటకు మండల నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక య్యారనట్లు విద్యాశాఖ అధికారులు కే వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ లు తెలిపారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నూటుకుర్తి పాల్ గమానీయేలు, తొండవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుడిపూడి లలిత ఆదిత్య వీరకుమార్, పితాని నాగ దుర్గ సత్య సురేష్ లు ఎంపికైనారు. వీరికి 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలకు 48 వేల రూపాయలు విద్యార్థి వ్యక్తిగత ఖాతాకు కేంద్ర ప్రభుత్వం డిపాజిట్ చేస్తుంది. 11వ తరగతి 12వ తరగతి తప్పనిసరిగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతూ ఉండాలి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ తరఫున విద్యాశాఖ అధికారులు కే వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సాయిరాం, పి. కేశవాచార్యులు, ఉపాధ్యాయులు బెహరా సత్యనారాయణమూర్తి, చదళ్ళ ఫణి కుమార్, కత్తుల వెంకటేశ్వరరావు, పాటి వెంకటేశ్వరరావు విద్యార్థులకు అభినందనలు తెలియజేసిరి.

## ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర స్థల పరిశీలన.....



**అమలాపురం /అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 6:**ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పర్యటన సందర్భముగా అమలాపురం రూరల్ మండలం, భట్నవల్లి వై జంక్షన్ లో స్థలాన్ని పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై రచ్చబండ కార్యక్రమం నిర్వహించుటకు స్థల పరిశీలనచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, ఏఐసీసీ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, ఏపీ సి సి సభ్యులు మాచవరపు శివన్నారాయణ, అమలాపురం పట్టణం అధ్యక్షులు ఒంటెద్దు బాబి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడిపూడి శ్రీనివాసరావు, వాకపల్లి రాంబాబు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా దినోత్సవం





**గండేపల్లి, పెన్ పవర్, మార్చి, 6**:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గండేపల్లి పీహెచ్సీ నందు సూపరవైజర్ నాగ పార్వతి అధ్యక్షతన మహిళలు చట్టాలు, బాల్యవివాహాల గురించి కిషోరి బాలలు, బాలికలు, గర్భిణీ లు, బాలింతలు, తల్లులుకు అవగాహన కపించారు

ఈ సందర్భంగా స్థానిక పిహెచ్సి డాక్టర్ నరేష్ (ఆడపిల్లలు హక్కుల ను రక్షించే చట్టం ) మరియు రీప్రొడక్ట్ హెల్త్ అవేర్నెస్

ఆడపిల్లల హక్కులను రక్షించే చట్టం ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం

ఆడ శిశువు హత్య నివా రించడం.

సమాజం లొ పిల్లల లింగ సమతుల్యత కాపాడడం

ప్రవేట్ ఆసుపత్రి లొ స్కానింగ్ సెంటర్లు, అల్ట్రాసౌండ్ సెంటర్ లు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయుంచాలి.

గర్భిణీ స్త్రీ కి లింగం చెప్పడం లేదా అడగడం నేరం డాక్టర్ లేదా స్కాన్ సెంటర్ చట్టాన్ని ఉల్లంగిస్తే లైసెన్స్ రద్దు అవుతుంది.

పిల్లలు దేవుని వరం, ఆడపిల్ల, మగ పిల్లవాడు సమానమే, గర్భం లొ శిశువు లింగం తెలుసుకోవడం చట్ట విరుద్ధం అని తెలిపారు.

రీ ప్రొడక్ట్ హెల్త్ గురించి మాట్లాడుతూ స్త్రీ లు మరియు పురుషులు వ్యక్తి గత పరి సుబ్రత పాటించాలి అన్నారు.


బాలికలు నెలసరి సమయం లొ సుబ్రమైన ప్యాడ్స్ ఉపయోగించాలి

పాలు, గుడ్లు, పండ్లు, కూరగాయలు వంటి పోషకహారం తీసుకోవాలి. రక్త హీనత రాకుండా ఐరన్ ఉన్న ఆహారం తీసుకోవాలి,

చిన్న వయసు లొ పెళ్లి ఆరోగ్యానికి ప్రమాదకరం.గర్భిణీ లు రెగ్యులర్ గా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలి

లైంగికం గా వ్యాపించే అవగాహనా ఉండాలి. ప్రతి ఒక్కరు గర్భశాయ క్యాన్సర్ పరీక్షలు చేయించు కోవాలి 14 సం. లు నిండిన 15 సం. లు లోపు వయసు ఉన్న బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవాలి. తల్లులు అందరూ పిల్లలు కు చేయించాలి.

ఆరోగ్యాకరమైన కుటుంబం మరియు సమాజం కోసం ప్రజనన ఆరోగ్యం పై అవగాహనా చాలా అవసరం అన్నారు ఈ కార్యక్రమం తల్లులు, ఏఎన్ఎం , ఆశ వర్కర్ లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు




## ప్రమాదవశాత్తు ఏలేరు ఎడమ కాలువలోకి దూసుకెళ్లిన మోటర్ బైక్.

**ఒకరు గల్లంతు, మరొకరిని రక్షించిన స్థానికులు.**





**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 6:** స్థానిక తిమ్మరాజు చెరువు గట్టును అనుకొని ఉన్న ఏలేరు ఎడమ కాలువలోకి ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు మోటర్ బైక్ తో సహా దూసుకుపోయారు. శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి సైనికుల తెలిపిన వివరాల ప్రకారం, స్థానిక క్వారీ పేటకు చెందిన గిడుతూరి లోవరాజు, పంగర్తి విజయ్ కుమార్ లు మోటార్ పై నర్సీపట్నం రోడ్ లో పయనిస్తుండగా తిమ్మరాజు చెరువు గట్టు వద్ద ఎదురుగా వాహనం రావడంతో అదుపుతప్పి ఏలేరు ఎడమ కాలవలోకి దూసుకుపోయారు. ఈ ప్రమాదంలో గిడుతూరి లోవరాజు (40) గల్లంతు కాగా, స్థానికులు పంగర్తి విజయ్ కుమార్ రక్షించి ఒడ్డుకు తీసుకొచ్చారు. విజయ్ కుమార్ తలకు తీవ్రమైన గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. అతని పరిస్థితి విషమంగా ఉండటంలో ఆసుపత్రికి తరలించారు. స్థానిక ప్రభుత్వ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు గజతగాళ్ల సహాయంతో రాత్రి వరకు గాలించిన లోవరాజు ఆచూకీ తెలియ రాలేదు. ఈ మేరకు ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా గర్భిణీలకు అవగాహన



**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 6**:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్‌షిప్ సంస్థ ఆధ్వర్యంలో ఆత్రేయపురం మండలం పెంచేరు గ్రామం సీక్వీపాలెంలో గర్భిణీలు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్షిత మాతృత్వం, ప్రధానమంత్రి మాతృ వందన పథకం గురించి వివరించారు. గర్భిణీలు ప్రసవానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, సురక్షిత ప్రసవం యొక్క ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వ పథకాల ద్వారా గర్భిణీలు, బాలింతలు పొందే ప్రయోజనాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ కె. పద్మావతి, ఏఎన్ఎమ్ ఎం., ఎంఎల్‌హెచ్‌పీ ఎస్., ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


## ఆదిత్య యూనివర్సిటీ లో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు



**గండేపల్లి, పెన్ పవర్, మార్చి 6:** గండేపల్లి మండలం సూరంపాలెం లో ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సిఎస్ఇ ) విభాగం ఆధ్వర్యంలో "ఆల్గోరిథమ్స్ అండ్ కంప్యూటేషనల్ థియరీ ఫర్ ఇంజనీరింగ్ అప్లికేషన్ - 2026 అనే అంశంపై 3వ అంతర్జాతీయ సదస్సు శు క్రవారం ఘనంగా ప్రారంభమైంది అని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మార్చి 6 మరియు 7 తేదీల్లో హైబ్రిడ్ మోడ్‌లో (ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్) రెండు రోజులపాటు ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ రంగంలో వస్తున్న వేగవంతమైన మార్పులు, సరికొత్త ఆవిష్కరణలు పై చర్చించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, విద్యావేత్తలు, మరియు నిపుణులకు ఈ కాన్ఫరెన్స్ ఒక వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ), ఆప్టిమైజేషన్ టెక్నిక్స్, డేటా సైన్స్ అండ్ బిగ్ డేటా అనలిటిక్స్, రోబోటిక్స్, మరియు క్వాంటమ్ కంప్యూటింగ్ తదితర ఆధునిక అంశాలపై పరిశోధకులు తమ పత్రాలు (రీసెర్చ్ పేపర్స్) సమర్పిస్తున్నారు. ఈ సదస్సులో ఆమోదించబడిన ఉత్తమ పరిశోధనా పత్రాలు 'నోవా సైన్స్ పబ్లిషర్స్' వారి ప్రతిష్టాత్మక స్కోపస్ ఇండెక్స్ సిరీస్‌లో ప్రచురించనున్నారు.

## దివ్యాంగ బాలికకు మధ్యాహ్న భోజన పథకం సరఫరా





**కొత్తపేట, పెన్ పవర్, మార్చి 6;**రావులపాలెం మండలంలోని వెదిరేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మానసిక వైకల్యం కలిగిన ముప్పిడి దివ్యకు ఫిబ్రవరి నెలకు సంబంధించిన మధ్యాహ్న భోజన పథకం సరుకులు అందజేశారు.1995 ,2016 దివ్యాంగుల హక్కుల చట్టాల ప్రకారం పాఠశాలకు వెళ్లలేని దివ్యాంగ విద్యార్థులు ఇంటి వద్ద ఉన్నా,పాఠశాలలో పేరున్న వారికి మధ్యాహ్న భోజన పథకం వర్తింపజేయాలని ల్యాంప్ అడ్వకేసి కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ మండల విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాసరాజుకు వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన విద్యాశాఖ అధికారి మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచనలు జారీ చేసి,అర్హులైన దివ్యాంగ విద్యార్థులకు బియ్యం,గుడ్లు,చిక్కీలు అందజేయాలని ఆదేశించారు.ఆయన ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులు వి.మురళీకృష్ణ ఎస్ఎంసి చైర్మన్, పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ ఎస్.రాంప్రసాద్,క్లాస్ టీచర్ డేబోరా గ్రేస్ సమక్షంలో సరుకులు అందించారు.

## మిగులు సీట్లు భర్తీకి ప్రవేశ పరీక్ష



**అల్లవరం,పెన్ పవర్,మార్చి06:**అల్లవరం మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుడి బాలుర గురుకుల పాఠశాలలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లు భర్తీకి ఈనెల 8వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించునున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.శ్రీనివాస్ తెలియజేశారు.6,7వ తరగతి ఎంపిక చేసుకున్న కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి 11:30 వరకు 8,9,10వ తరగతిలో విద్యార్థులకు మధ్యాహ్నన రెండు గంటల నుండి మూడు గంటల 30 నిమిషాల వరకు పరీక్ష జరుగుతుందని తెలియజేశారు హాల్ టికెట్లను వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డ్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు

## రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టకు హాజరైన తోట



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 6:** మండలంలోని రామవరం గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ సీతారామ సమేత రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, వైసిపి జగ్గంపేట ఇంచార్జ్ తోట నరసింహం హాజరయ్యారు. ఈ సందర్భంగా తోట నరసింహం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జగ్గంపేట మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, వైసిపి నాయకులు కరుటూరి వీర్రాజు, భూమాడి గణపతి, రావుల స్వామి, దొడ్డ సూరిబాబు, బండి నాగేశ్వరరావు, లింగంశెట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పశువుపాక, గడ్డివాము దగ్ధం



**పాడి గేదెకు తీవ్ర గాయాలు**

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 06;**అగ్నిప్రమాదం సంభవించి పశువులపాక, గడ్డివాము దగ్ధం కావడంతో పాటు పాడి గేదె తీవ్ర గాయాలైన సంఘటన ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు కథనం ప్రకారం ఆ గ్రామ లో వివాస్పదంగా ఉన్న నర్సిపూడి లంక భూముల్లో మంటలు చెలరేగాయి. 12 ఏళ్లగా సుమారు 30 ఎకరాల ఈ లంక భూమి వివాదాల కారణంగా ఖాళీగా ఉంది. ఆ భూములో పిచ్చి మొక్కల పెరిగిపోయి ఎండిపోవడం వల్ల గురువారం రాత్రి ఆ భూముల్లో మంటలు వ్యాపించాయి. అలాగే ఆ భూమిని ఆనుకుని ఉన్న కొనగల సుబ్బారావుకు చెందిన పశు వులపాక, గడ్డివాము దగ్ధమైంది. గ్రామంలోకి సమాచారం రాగానే యువకులు ఎక్కడికెళ్లేలోపే అవన్నీ కాలిబూడదయ్యాయి. అయితే ఆ పశు వుల పాకలో ఉన్న విలువైన పాడిగేదె కూడా తీవ్రంగా గాయపడింది. అదేవిధంగా అరటి చెట్లకు వేసే మూడు వేల వెదురు గెడలు,ఓ సైకిల్ కూడా ఈ ప్రమాదంలో కాలిపోయాయి.

# ప్రతి ఒక్క రైతుకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి ఉండాలి

**జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు విజయ్**



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 6:** ప్రతి ఒక్క రైతుకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి ఉండాలని కాకినాడ జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు ఎన్.విజయకుమార్ అన్నారు. జగ్గంపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులకు సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు విజయకుమార్ మాట్లాడుతూ రబీ ఈ పంట పూర్తయిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. రైతులందరికీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి ఉండేలా వ్యవసాయ సహాయకులు కృషి చేయాలన్నారు. రైతుకు ఐడి లేకపోతే యూరియా కూడా అందే పరిస్థితి ఉండదన్నారు. తప్పనిసరిగా రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ కంప్లీట్ చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది కనీస మద్దతు ధర కోసం ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్, జగ్గంపేట వ్యవసాయ అధికారి ఎస్.నరసింహం, వ్యవసాయ విస్తరణ అధికారులు, సహాయకులు పాల్గొన్నారు.

జగ్గంపేట మండలంలో జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయం నందు జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు కాకినాడ వారు శ్రీ ఎన్ విజయ్ కుమార్ గారు ఈరోజు నాలుగు గంటలకి నాలుగు మండలాల వ్యవసాయ అధికారులకు మరియు విస్తరణ అధికారులకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రబీ ఈ పంట పూర్తయినది కావున ప్రతి ఒక్కరూ ఈకవేసి పూర్తి చేయాలని మరియు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ అనగా ఫార్మర్ ఐడి ప్రతి ఒక్క ప్రతి ఒక్క రైతుకి వచ్చేలా గ్రామ వ్యవసాయ సహాయకులు కృషి చేయాలని అంతేకాక రానున్న రోజుల్లో ఈ రైతుకి ఇచ్చేటువంటి ఐడి లేనట్లయితే యూరియా కూడా ఎవరైనా అటువంటి పరిస్థితి ఉంది కావున రైతు సోదరులందరూ కూడా ఈ ఫార్మా రిజిస్ట్రేషన్ కంప్లీట్ చేసేలా చూసుకోవాలని సూచించారు అంతేగాక ధాన్యం ధాన్యం కొనుగోలు కేంద్రం నందు ఏర్పాటు చేసినటువంటి సిబ్బందితో దాన్యం కొనేలా చూసుకోవాలని వాళ్లకు కనీసం మద్దతు గురించి ప్రచారం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జగ్గంపేట వారు జి శ్రీనివాస్ గారు 4 మండలాల వ్యవసాయ అధికారులు నాలుగు మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు

## మొక్కజొన్న పంటలో టార్సీకం లీఫ్ బ్లైట్ తెగులు.

వ్యవసాయ అధికారుల సూచనలు రైతులు పాటించండి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 6:** మండలంలో మొక్కజొన్న పంటలను పండిస్తున్న రైతులు ఎక్కువగా ఉన్నారని మండల వ్యవసాయాధికారి ఏవి రాజేష్ తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన సూచనలు పాటించి మొక్కజొన్న రైతులు సాధించాలని ఒక ప్రకటన రాజేష్ శుక్రవారం వెల్లడించారు. యర్రవరం, పెద్దనాపల్లి, సిరిపురం, మర్రి వీడు గ్రామాలలో సుమారు 1307 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారని అయితే మొక్కజొన్న పంటలో టార్సీకం లీఫ్ బ్లైట్ తెగులు ఉందని గుర్తించడం జరిగింది రైతులకు తెలిపారు. మొక్కజొన్నలో టర్సికమ్ లీఫ్ బ్లైట్ (టి ఎల్ బి), ఎక్సెరోహిలమ్ టర్సికమ్ (గతంలో హెల్మిన్థోస్పో రియం టర్సికమ్) అనే ఫంగస్ వల్ల వస్తుంది , ఇది విస్తృతంగా వ్యాపించే ఒక ప్రధాన ఆకుల వ్యాధి. ఇది కిరణజన్య సంయోగక్రియ సామర్థ్యాన్ని తగ్గించడం ద్వారా గణనీయమైన దిగుబడి నష్టాలను (25–90%) కలిగిస్తుంది. పొడవైన, దీర్ఘవృత్తాకార, టాన్ లేదా బూడిద రంగు "సిగార్–ఆకారపు" గాయాల ద్వారా వర్గీకరించబడిన ఈ వ్యాధి చల్లని, తేమ మరియు తడి పరిస్థితులలో వృద్ధి చెందుతుంది.

లక్షణాలు: దిగువ ఆకులపై చిన్న, నీటిలో నానబెట్టిన మచ్చలుగా ప్రారంభమై, 2.515 సెం.మీ. పొడవు, నెక్రోటిక్, దీర్ఘవృత్తాకార, బూడిద–ఆకుపచ్చ లేదా లేత గోధుమ రంగు గాయాలుగా అభివృద్ధి చెందుతుంది. తీవ్రమైన సందర్భాల్లో, ఇది ఆకులను "కాలిపోయేలా" చేస్తుంది.వెచ్చని, తేమతో కూడిన వాతావరణంలో, మంచు లోను ఈ తెగులు సిలింద్రాలు గాలిలో ప్రయాణించి మొక్క జొన్న ఆకులు పై తెగులు లక్షణాలు ను కలుగచ్చేస్తాయి. రైతులు అప్రమత్తమై ఈ తెగులు నియంత్రణకు అజాక్సిస్ట్రోబిన్, డిఫెంకనాజోలు ( అమిస్టేటర్ టాప్) 1మిలిలీటర్ ఒక లీటర్ నీటికి పిచికారీ చేయాలి, అమిస్టర్ టాప్ పిచికారీ చేసిన 15 రోజులకు టేబుకానాజోలు, ట్రయ్ ఫాలక్సీ స్ట్రోబిన్ ( నెటివో) అనే తెగులు నియంత్రణ మందు ను 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పేచీకారీ చేయాలి అని రైతులకు సూచించారు

## ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహించాలి

కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 6 :**ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. కోటిలింగాల పేటలోని 10 ఎం ఎల్ డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్టరైజేషన్ ప్లాంట్ల పని తీరు, నిర్వహణ , నీటి సేకరణ శుద్ధి చేయు విధానం, ల్యాబ్ లో వాటర్ టెస్టింగ్, క్లోరినేషన్ ఎంత పరిమాణంలో కలుపుతున్నది..? అధికారులను అడిగి తెలుసుకొన్నారు. విద్యుత్ అంతరాయం సమయంలో నిరంతరాయంగా నీటి సరఫరా, శుద్ధి ప్రక్రియను కొనసాగించడానికి నూతనంగా ఏర్పాటు చేసిన జనరేటర్ ను పరిశీలించారు. ట్యాంకర్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుంటూ ఉండాలన్నారు. నగరంలో లీకేజీ సమస్యలు లేకుండా, నీరు కలుషితం కాకుండా పర్యవేక్షిస్తూ ఉండాలని కమిషనర్ ఆదేశించారు. శుద్ధమైన త్రాగునీరు సరఫరాను ఎమినిటీలు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. కంబాల చెరువు మఠం వీధిలో నూతన పైపులైన్ల పనుల అంచనాలను అందజేయలని సూచించారు. ప్లాంట్ వద్ద నూతనంగా నిర్మించిన అప్రోచ్ రోడ్డును పరిశీలించారు. ఆయన వెంట ఈఈ మాధవి, ఏఈ వెంకటేష్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## రంజాన్ మాసం ప్రేమ, దయాగుణాలకు ప్రతీక

సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 6 :**రంజాన్ మాసం ప్రేమ, దయాగుణాలకు ప్రతీకంగా పరిగణించబడుతుందని ముస్లింలకు పవిత్రమైన ఉపవాస కాలం, దానధర్మాలు, కరుణ, సానుభూతిని పెంపొందించే సమయమని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం కోసం 1వ డివిజన్ బత్తిన నగర్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహమ్మద్ అబ్దుల్లా, ముస్లిం మైనారిటీ పెద్దలకు ఫలహారాలు అందించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మైనారిటీల రక్షణకు, సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మసీదులు, ఈద్గాలు, స్మశాన వాటికల రక్షణ కోసం చర్యలు చేపడుతోందన్నారు. మైనారిటీల అభివృద్ధి, విద్య, ఆర్థిక పురోగతికి పథకాలు అమలు చేయనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. కాగా బత్తిన నగర్లో లో వోల్టేజీ సమస్య పరిష్కారం కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ఫార్మర్స్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, అధిక సంఖ్యలో ముస్లింలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల ప్రసన్న విగ్నేశ్వర స్వామి రెండవ వార్షికోత్సవం...





**అడ్డతీగల, పెన్ పవర్, మార్చ్ 06:** అడ్డతీగల ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న, పురాతన ప్రసన్న విగ్నేశ్వర ఆలయం పునర్నిర్మాణం చేసి మార్చ్ 6 వ తేదీ శుక్రవారం నాటికి రెండు సంవత్సరములు పూర్తయింది. ఈ సందర్భంగా 2వ వార్షికోత్సవనీ కన్నుల పండగ నిర్వహించారు. ఉదయాన్నే స్వామికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అడ్డతీగల వాస్తవ్యులు ఆలయ ధర్మకర్త వంక.రాము, అమ్మలు దంపతులు మరియు అడ్డతీగల గ్రామం వాస్తవ్యులు దుర్గారావు దంపతులు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ సుబ్రహ్మణ్యం పురోహితులు వేదమంత్రాలు తో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం సుమారు నాలుగువేల మందికి స్వామి వారి సన్నిధిలో భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంక. బ్రదర్స్ ఆలయ కమిటీ సభ్యులు వంకా. తాతారావు దంగేటి.సత్తిబాబు, వంకా. కుమార్ స్వామి, నారాయణమూర్తి మరియు గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు పాల్గొన్నారు.

## పచ్చని పల్లెల్లో సారా పరవళ్లు...

## కానరాని ఎక్సైజ్ అధికారులు



**సీతానగరం, పెన్ పవర్, మార్చి 06:**పచ్చని పల్లెల్లో నాటు సారా వాసన గుప్పుమంటుంది. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో మళ్లీ నాటు సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పచ్చని సంసారంలో చిచ్చులు మొదలు అవుతున్నాయి. సీతానగరం మండల కేంద్రంలోని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చానే దురాలోచనతో కొందరు అక్రమార్కులు సారా వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు. సారా కి బానిసై జనం అటు జేబులను ఇటు ఆరోగ్యని గుల్ల చేసుకుంటున్నారు. ఎక్సైజ్ అధికారులు అమ్యామాలతో నాటు సారా వ్యాపారం జోరుగా సాగుతుందని ప్రజలను ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తనిఖీలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు పల్లెల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. పలు గ్రామాల్లో రహదారి ఏటిగట్టు సమీపంలోనే నాటు సారా వ్యాపారులు అడ్డగా మార్చుకుని విచ్చలవిడిగా సారా వ్యాపారం చేయడంతో మందుబాబులు చేసే వికృత చేష్టలపై మహిళా ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ప్రతిరోజు ఎదురవుతూనే ఉన్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. యువకులు మద్యం నాటు సారా సేవించి మతిస్థిమితం లేని పరిస్థితుల్లో రహదారి ప్రక్కనే ఉంటున్నా పరిస్థితి ఏర్పడింది. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కనుమరుగైందని ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులు నామమాత్రపు తనిఖీలతో కాసులకు కక్కుర్తి పడి మామ అనిపిస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఉన్నత ఎక్సైజ్అధికారులు స్పందించి ఎక్సైజ్ మినిస్టర్ తక్షణమే నాటు సారాను కట్టడి చేయాలని మండల ప్రజలు మహిళా సంఘాలు కోరుతున్నారు.

## ఏ. టి.డబ్ల్యూ. పై విచారణ జరిపించడంలో జాప్యం ఎందుకు.. సిపిఐ నేత కుమార్ ...



**అడ్డతీగల,పెన్ పవర్, మార్చి 6 :**గిరిజన సంక్షేమ శాఖ ఏ.టి. డబ్ల్యూ పై వచ్చిన ఆరోపణలు పై విచారణ జాప్యం తగదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక. కుమార్ అన్నారు. ఏటిడబ్ల్యు కృష్ణమోహన్ వార్డెన్ గా విధులు నిర్వహించిన నాటి నుండి చాలా ఆరోపణలు ఎదుర్కొని,సస్పెండ్ కూడా గురి అయ్యారని కుమార్ అన్నారు. అదే వ్యక్తి మరల ప్రమోషన్లు పొంది ఎటిడబ్ల్యు గా విధులు నిర్వహించడం, చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. అతను నాలుగు మండలాలకు అధికారిగా చలామణి అవుతూ నాలుగు మండలాలకు సంబంధించిన హెచ్ఎంలు, వార్డెన్లను బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ సంపాదన కూడగడుతున్నాడని కుమార్ అన్నారు. గతంలో పత్రికలో అనేక ఆరోపణలు వచ్చిన తర్వాత అడ్డతీగల ఎ టి డబ్ల్యూ కార్యాలయమునకు వార్డెన్లను హెచ్ఎం లను పిలిపించి, రావణాసురుడు మంచి బాలుడు అనే పద్ధతిలో కాగితాలపై సంతకాలు చేపించినాడని ఆరోపణలు కూడా వచ్చాయి అని కుమార్ అన్నారు. ఈ విషయాలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకత్వం నేతృత్వంలో పోలవరం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు రూపంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది అన్నారు. దానిపై విచారణ కమిటీ వేశాము అంటున్నారు, కానీ విచారణ జరపడం లో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. ఇతను ఏటిడబ్ల్యుగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి నాలుగు మండలాల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అనేక సమస్యలకు గురవుతున్నారు అని,మార్చి 4వ తేదీన గంగవరం బాలుర ఆశ్రమ పాఠశాల నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 20 మంది వారి యొక్క సమస్యలపై డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు కూడా ఇవ్వడం జరిగినది అన్నారు. ఏ టి డబ్ల్యూ కృష్ణమోహన్ పాఠశాలల్లో పర్యవేక్షణ లేదు, కేవలం వసూళ్లకు మాత్రమే పరిమితమయ్యారని కుమార్ అన్నారు. అతనిపై ప్రజాసంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు ఫిర్యాదులు చేసిన ఉపయోగం ఉండడం లేదని ప్రజలు భావిస్తున్నారు అన్నారు. తక్షణమే ఏ టి డబ్ల్యూ కృష్ణమోహన్ పై విచారణ జరిపించాలని, అలాగే అతని బ్యాంకు ఖాతాలపై కూడా విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని కుమార్ అన్నారు.

## కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ రోడ్డు వెడల్పుకు రంగం సిద్ధం..



**ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశం..**

**ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..**

**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 6:** కోరుకొండ శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయం రోడ్డు విస్తరణ,అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులతో సూచించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే యాత్రికులకు స్థానికులకు సదుపాయంగా ఉండేటట్లు ఈ రోడ్డు పనుల అంచనాలు రూపొందించాలని సూచించారు.ప్రధాన రహదారి నుండి కోనేరు వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును వెడల్పు చేయడం ద్వారా ఆర్టీసీ బస్సులు,యాత్రికుల వాహనాల రాకపోకలకు ఆటంకం కలగదన్నారు.వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా భూగర్భ డ్రైనేజీ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ) సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

